


EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

4PM

www.suryaa.com

శుక్రవారం

31-01-2025

పేజీలు: 02


# మద గజ రాజ రివ్యూ

విశాల్ నటించిన `మద గజ రాజ` సినిమా దాదాపు 12ఏళ్ల తర్వాత విడుదలైంది. అనేక ఆర్థిక కారణాలతో వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీ సంక్రాంతికి తమిళంలో ఆడియెన్స్ ముందుకు వచ్చింది. అక్కడ పెద్ద హిట్ అయ్యింది. ఊహించని విజయంతో సుమారు రూ. 50కోట్లు వసూలు చేసింది. దీంతో ఇప్పుడు దీన్ని తెలుగులో అదే పేరుతో రిలీజ్ చేస్తున్నారు. నేడు శుక్రవారం(జనవరి 31)న విడుదలైంది. ఈ చిత్రంలో విశాల్ సరసన అంజలి, వరలక్ష్మి శరత్ కుమార్ హీరోయిన్లుగా నటించారు. సంతానం, మనోబాలా, సోనూసూద్ కీలక పాత్రలు పోషించారు. సుందర్ సీ దర్శకత్వం వహించగా, ప్రస్తుతం హీరోగా రాణిస్తున్న విజయ్ ఆంటోనీ మ్యూజిక్ అందించడం విశేషం.జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ పతాకంపై అక్కినేని మనోహర్ ప్రసాద్, అక్కినేని ఆనంద్ ప్రసాద్, ఏసీ షణ్ముగం, ఏసీఎస్ అరుణ్ కుమార్ నిర్మించారు. తెలుగులో దీన్ని సత్య కృష్ణ ప్రొడక్షన్ విడుదల చేసింది. ఈ శుక్రవారం తెలుగు ఆడియెన్స్ ముందుకు వచ్చిన ఈ మూవీ ఎలా ఉందో రివ్యూలో తెలుసుకుందాం. రాజా అలియాస్ మద గజ రాజ అలియాస్ ఎంజీఆర్ (విశాల్) ఓ చిన్న ఊర్లో కేబులు టీవీ నడిపిస్తుంటాడు. తండ్రి రిటైర్ మెంట్‌కి దగ్గరగా ఉన్న ఇన్‌స్పెక్టర్. ఓ కేసులో జైలు శిక్ష అనుభవించి వస్తున్న నేరస్థుడికి ప్రాణహానీ ఉందని చెప్పి తాను సేఫ్‌గా తీసుకువస్తాడు రాజ. ఆ నేరస్థుడి కూతురు మాధవి(అంజలి) కి తొలి చూపులోనే పడిపోతాడు. దీంతో వారిని తన ఇంట్లోనే ఉండేలా ఏర్పాటు చేస్తాడు. ఇద్దరూ ప్రేమించుకుంటారు. కట్ చేస్తే మాధవి తండ్రికి, రాజ తండ్రికి గొడవ అయి మాధవి వెళ్లిపోతుంది. ఆ బాధలో ఉన్న సమయంలోనే తన చిన్ననాటి మాస్టర్ ఇంట్లో పెళ్లికి ఆహ్వానం వస్తుంది. చిన్నప్పటి ఫ్రెండ్స్ అందరిని ఆహ్వానించడంతో పాత ఫ్రెండ్(సంతానం)తోపాటు ఇతర స్నేహితులు అంతా కలుస్తారు. పెళ్లిని బాగా ఎంజాయ్ చేస్తారు. ఈ సందడి అయిపోయిన తర్వాత ఇంటికి వెళ్లిపోవాలనుకున్నప్పుడు తన ఫ్రెండ్స్ ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకుంటాడు రాజ. దానికి కారణం పొలిటీషియన్, తెరవెనుక ప్రభుత్వాలను నడిపించే మీడియా అధినేత కాకర్ల విశ్వనాథ్(సోనూసూద్) హస్తం ఉందని తెలుస్తుంది. దీంతో అతనికి బుద్ధి చెప్పి ఫ్రెండ్స్ ని సేవ్ చేయాలని బయలు దేరుతాడు రాజ.మరి స్టేట్ మొత్తాన్ని ఆడించే బిగ్ షాట్‌తో రాజ ఎలా పోరాడాడు ? దీనికి మంత్రి సత్తిపండు(మనోబాలా)ని ఎలా వాడుకున్నాడు ? మరి మాయ(వరలక్ష్మి శరత్ కుమార్)తో రాజాకి ఉన్న లవ్ ట్రాక్ ఏంటి ? చివరికి తన ఫ్రెండ్స్ కి రాజా న్యాయం చేశాడా ? కాకర్లని ఎలా దెబ్బకొట్టాడు అనేది మిగిలిన సినిమా. విశాల్ సినిమాలు ఇటీవల ఆశించిన ఫలితాలను అందుకోవడం లేదు. తెలుగులో చాలా కాలంగా డిజప్పాయింట్ చేస్తున్నారు. పైగా ఇటీవల ఆయన అనారోగ్యంతో కనిపించి అందరిని ఆందోళనకు గురి చేశారు.

అయినా `మద గజ రాజ` మూవీ ప్రమోషన్స్ లో పాల్గొని తన కమిట్‌మెంట్‌ని చాటుకున్నారు. 12ఏళ్ల తర్వాత విడుదల కాబోతున్న సినిమాని బతికించే ప్రయత్నం చేశారు. సంక్రాంతికి తమిళంలో విడుదలైన ఈ మూవీ అక్కడ పెద్ద హిట్ అయ్యింది. విశాల్‌తోపాటు అందరికి పెద్ద బూస్ట్ ఇచ్చింది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా విశేషంగా ఆకట్టుకుంది. మరి అదే మ్యాజిక్ తెలుగులో జరిగిందా ? అనేది చూస్తే ఇక్కడ కూడా ఆ మ్యాజిక్ జరిగే




అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా 12ఏళ్ల క్రితం రూపొందించినా, కథ పరంగారొటీన్‌గానే ఉన్నా, కామెడీ మాత్రం ఎవర్ గ్రీన్. ఇప్పటికీ అదే నవ్వులు పూయించగలిగేలా ఈ సినిమా ఉండటం విశేషం.ఇప్పుడు హర్రర్ సినిమాల వెంటపరిగెడుతున్న దర్శకుడు సుందర్ సీ `మద గజ రాజ`ని కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దడంలో సక్సెస్ అయ్యాడు. అప్పటి కామెడీతో ఇప్పటి ఆడియెన్స్ ని కూడా అదే స్థాయిలో నవ్వించడంలో సక్సెస్ అయ్యాయి. కథ పరంగా చూస్తే కొత్తగా ఏం ఉండదు, 12ఏళ్ల నాటి మూవీ అంటే కథ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇందులో కామెడీ ఎలిమెంట్లని బాగా రాసుకున్నారు దర్శకుడు. ముఖ్యంగా సంతానం పాత్రని హిలేరియస్‌గా రాసుకున్నారు. ఆయన వేసే పంచ్‌లు ఇందులో హైలైట్. ప్రారంభం నుంచి, ఎండింగ్ వరకు పంచ్‌లతో కడుపుబ్బ నవ్వించాడు. మొదటి భాగంలో సంతానం రెచ్చిపోతే, రెండో భాగంలో మనోబాలాని వాడుకున్నారు. ఆయన పాత్ర హిలేరియస్‌గా ఉంటుంది. ఎండింగ్ వరకు బ్యాక్ టూ బ్యాక్ నవ్వించడంలో సక్సెస్ అయ్యారు. సెకండాఫ్‌లో కథని మలుపుతిప్పే పాత్రనే మనోబాలాది. ఆయన జస్ట్ ఎక్స్ ప్రెషన్స్ తో సినిమాని నడిపించాడు. అటు కాకర్లకి చెమటలు పట్టిస్తూ, ఇటు ఆడియెన్స్ కి నవ్వులు పూయించారు. చాలా కాలం తర్వాత సంతానం కామెడీ సినిమాకి మరో హైలైట్‌గా నిలిచింది. ఇప్పుడు ఆయన హీరో రాణిస్తున్న నేపథ్యంలో వింటేజ్ సంతానంని చూపించారు. వీటితోపాటు అంజలితో లవ్ ట్రాక్ మరో ఆకర్షణగా నిలుస్తుంది. వాళ్ల తండ్రిని కాపాడే సీన్లలోనూ ఫన్ జనరేట్ అయ్యింది. ఇంకోవైపు వరలక్ష్మి శరత్ కుమార్ ఇప్పుడు పవర్‌ఫుల్ రోల్స్ తో ఆకట్టుకుంటుంది. కానీ ఇందులో గ్లామర్ పాత్రతో విజువల్ ట్రీట్ ఇచ్చింది. పూర్తి గ్లామరస్‌గా కనిపించి మతిపోగొట్టింది. వరలక్ష్మిని ఇంత గ్లామర్‌గా ఎప్పుడూ చూసి ఉండరంటే అతిశయోక్తి కాదు. ఆమె ట్రాక్ కూడా హిలేరియస్‌గా ఉంటుంది. అటు గ్లామర్ ట్రీట్‌తోపాటు కామెడీ కూడా వర్కౌట్ అయ్యింది. సినిమాలో ఫ్రెండ్స్ కోసం నిలబడే హీరో తత్వం మరో ఆకర్షణ. ఇది మంచి సందేశం కూడా. కానీ ఇప్పటి జనరేషన్‌కి ఇది కాస్త బోరింగ్‌గా అనిపించొచ్చు. ఎందుకంటే ఇలాంటి సినిమాలు ఓ ఇరవై ఏళ్ల క్రితమే చాలా వచ్చాయి.ఇక సోనూ సూద్‌తో హీరో టామ్ అండ్ జెర్రీ ఫైట్ రెగ్యూలర్‌గా, రొటీన్‌గానే, దాన్ని సంతానం పంచ్‌లు, మనోబాలా కామెడీ, వరలక్ష్మి అందాలు, అంజలి లవ్ ట్రాక్ డామినేట్ చేస్తాయి.

అవి సినిమాని హిలేరియస్ గా మార్చాయి. దీంతో ఇది టైమ్‌తో సంబంధం లేకుండా, జనరేషన్‌తో సంబంధం లేకుండా ఎంజాయ్ చేసే సినిమా అవుతుంది. రిచ్చర్డ్ ఎం నాథన్ కెమెరా వర్క్ చాలా బాగుంది. విజువల్స్ ఇప్పటికీ అదే ఎక్స్ పీరియెన్స్ ని ఇచ్చాయి. క్వాలిటీ పరంగా కొదవలేదు. విజయ్ ఆంటోనీ మ్యూజిక్ సినిమాకి మరో ప్లస్. పాటలు ఉర్రూతలూగించేలా ఉన్నాయి. బీజీఎం కూడా బాగుంది. ప్రవీణ్ కేఎస్, ఎన్‌బీ శ్రీకాంత్ ఎడిటింగ్ షార్ప్ గా ఉంది. సినిమాని చాలా క్రిస్పీగా కట్ చేశారు. హైలైట్ అయ్యే సీన్లని పెట్టి, మిగిలిన ఎపిసోడ్లని లేపినట్టు కనిపిస్తుంది.

అందుకే అక్కడక్కడ లింకులు మిస్ అయ్యాయి. దర్శకుడు సుందర్ సీ డైరెక్టర్ పరంగా అదిరిపోయింది. రెగ్యూలర్ కమర్షియల్ సినిమానే తీసినా, కామెడీనే నమ్ముకున్నారు. అదే సినిమాకి బలం. అయితే సినిమాని బ్లాక్ బ్లాక్‌లుగా సెట్ చేసుకుంటూ వచ్చినట్టుగా ఉంటుంది. ఏది పేలుతుందో అవే ఎపిసోడ్లని ఉంచి, మిగిలినదంతా కట్ చేసినట్టుగా ఉంటుంది. అదే సినిమాకి పెద్ద ప్లస్ అని చెప్పొచ్చు. తెలుగు డైలాగుల్, పంచ్‌లు చాలా సహజంగా ఉన్నాయి. తెలుగు ఆడియెన్స్ కి బాగా కనెక్ట్ అవుతాయి. ప్రొడక్షన్ పరంగా నిర్మాణ విలువలకు కొదవలేదు.



## గద్దర్ అన్న నువ్వు లేని లోటు ఎన్నటికీ తీరదు

ప్రజా గాయకుడు గద్దర్ జయంతి సందర్భంగా Dy.CM భట్టి విక్రమార్క ఆయనను స్మరించుకున్నారు. 'సమాజంలో అసమానతల పైన ఎన్నో పోరాటాలకు ఊపిరి పోస్తివి. నీ పాటతో తెలంగాణకి ప్రాణం పోస్తివి. ప్రజా యుద్ధ నౌకగా ప్రపంచమంతా నీ పాటతో పరిచయమేర్పరుచుకొని గొప్పగా జీవించావు సోదరా. ఒక తల్లి కడుపులో పుట్టకపోయినా ఎంతో ఆప్యాయతగా అన్నగా, ఆప్తుడిగా నన్ను నడిపించావు. నువ్వు లేని లోటు ఎన్నటికీ తీరదు' అని ట్వీట్ చేశారు.



## తెలంగాణ ఉద్యమానికి గద్దర్ ఊపిరిలూదారు

గద్దర్ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ ఆయనకు నివాళులు అర్పించారు. తన కలం, గళంతో గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదారని, సమాజంలో అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తిన గొంతుక ఆయన అని స్మరించుకున్నారు. గద్దర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు, ఆయన పేరిట నెలకొల్పిన అవార్డును కవులు, కళాకారులు, సినీ ప్రముఖులకు ప్రదానం చేయాలని నిర్ణయించిన విషయాన్ని గుర్తుచేశారు.


## భారీగా పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఇవాళ భారీగా పెరిగాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.1,200 పెరిగి రూ.77,300లకు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,310 పెరగడంతో రూ.84,330 పలుకుతోంది. ఇటీవల కాలంలో ఈ స్థాయిలో రేటు పెరగడం ఇదే తొలిసారి. ఇక కేజీ సిల్వర్ రేటు రూ.1,000 పెరిగి రూ.1,07,000లకు చేరింది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో దాదాపు ఇవే ధరలు ఉన్నాయి.

## ఆ పోస్టులకు ఎత్తు నుంచి మినహాయింపు

RTCలో 2016-19 మధ్యకాలంలో చనిపోయిన 16మంది కండక్టర్ల కుటుంబాల నుంచి కారుణ్య నియామకాల కింద నియమితులవనున్న అభ్యర్థులకు సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. వారికి ఎత్తు నిబంధనల్లో మినహాయింపునిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. నిబంధనల ప్రకారం 154 సెంటీమీటర్ల ఎత్తు ఉండాల్సి ఉండగా, ఆ ఎత్తు లేనివారిని ఇన్నాళ్లూ కొలువులకు తీసుకోలేదు. తాజా ఉత్తర్వులతో వారందరికీ ఊరట లభించనుంది.






## కుంభమేళా తొక్కిసలాట బాధితులకు పార్లమెంట్ సంతాపం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సమావేశాలు ప్రారంభం కాగానే ఇటీవలే యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటన మృతులకు సభ సంతాపం తెలిపింది. అంతేకాకుండా మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించారు. ఈనెల 29వ తేదీన మౌని అమావాస్య రోజు తెల్లవారుజామున మహాకుంభమేళాలో తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 30 మంది మరణించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. అదేవిధంగా 40 మంది వరకూ గాయపడినట్లు వెల్లడించింది. ఇక, భారత మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ (92) గతేడాది డిసెంబర్ 26న కన్నుమూసిన విషయం తెలిసిందే. తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

## హైదరాబాద్‌లో గులియన్ బారే సిండ్రోమ్ కేసు

కొన్నిరోజులుగా మహారాష్ట్రను వణికిస్తున్న గులియన్ బారే సిండ్రోల్ (GBS Case) హైదరాబాద్‌కూ వచ్చేసింది. సిద్దిపేటకు చెందిన ఓ మహిళలకు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం బాధితురాలు ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే మహారాష్ట్రలోని పుణెలో 130కిపైగా జీబీఎస్ కేసులు నమోదైన విషయం తెలిసిందే. రాష్ట్రంలో తొలి బీజీఎస్ కేసు నమోదవడంతో అధికారులు అప్రమత్తమవుతున్నారు. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు ఈ వైరస్ బారినపడే అవకాశాలు ఉన్నాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇదని తెలిపారు. ఈ వైరస్ సోకిన వ్యక్తికి ఒళ్లంతా తిమ్మిరిగా ఉంటుందని, కండరాలు సైతం బలహీనంగా మారడంతో పాటు డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. కలుషిత ఆహారం తీసుకోవడం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా సోకుతుందని వెల్లడించారు. అయితే ఈ వైరస్ వల్ల ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని, జీబీఎస్ అంటు వ్యాధి కాదని, చికిత్స పొందుతూ నయం చేసుకోవచ్చన్నారు.





## భారతదేశాన్ని గ్లోబల్ పవర్‌హౌస్‌గా మార్చడమే లక్ష్యం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో రైతులు, సైనికులు, సైన్స్‌తో పాటు పరిశోధనలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. భారతదేశాన్ని గ్లోబల్ పవర్ హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. దేశంలోని విద్యా సంస్థల్లో పరిశోధనలను ప్రోత్సహించేందుకు 50 వేల కోట్ల రూపాయల వ్యయంతో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించాము. మధ్యతరగతి గృహాలు, గిరిజన సంక్షేమంపై ప్రభుత్వం దృష్టిసారించిందని, అలాగే చిన్న వ్యాపారులకు సైతం రుణాలను రెట్టింపు చెసినట్లు చెప్పారు. మహాకుంభ్‌లో ఉత్సవం జరుగుతోందని, మౌని అమావాస్య నాడు జరిగిన ప్రమాదం పట్ల నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను అని అన్నారు. అలాగే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పిస్తున్నానని అన్నారు. భారతదేశంలో నిర్మించిన గగన్‌యాన్‌లో భారతీయ పౌరుడు అంతరిక్షంలోకి వెళ్ళే రోజు ఎంతో దూరంలో లేదని వ్యాఖ్యానించారు. కొన్ని రోజుల క్రితం స్పేస్ డాకింగ్‌లో విజయం సాధించడం వల్ల భారతదేశం తన స్వంత స్పేస్ స్టేషన్‌ను కలిగి ఉండటానికి మార్గం మరింత సులభతరం చేసిందన్నారు. దేశంలో మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని తమ ప్రభుత్వం విశ్వసిస్తుందన్నారు. విద్యకు ఎవ్వరు కూడా దూరంగా ఉండకూదనే ఉద్దేశంతో మాతృభాషలో విద్యకు అవకాశాలు అందిస్తున్నామన్నారు. 13 భారతీయ భాషల్లో వివిధ రిక్రూట్‌మెంట్ పరీక్షలను నిర్వహించడం ద్వారా భాష సంబంధిత అడ్డంకులు తొలగుతాయని భావించామని, అందుకే భాషా పరంగా ప్రాముఖ్యత ఇచ్చామన్నారు రాష్ట్రపతి ముర్ము. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య బీమా కల్పించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు.

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com EVENING 4 PM EDITION





## విల్లా రాణి అరెస్ట్.. విదేశాలకు పారిపోతుండగా పట్టుకున్న పోలీసులు

ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, అక్రమ నిర్మాణాలు చేపట్టడం, తప్పుడు డాక్యుమెంట్స్‌తో అమాయకులకు అంటగట్టడం.. ఇదీ ఆ లేడీ రియల్టర్ స్టైల్.. అలా.. అక్రమంగా విల్లాలు కట్టి ఏకంగా రూ.300 కోట్ల మోసానికి తెరలేపిన శ్రీలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్ యాజమాని గుర్రం విజయలక్ష్మిని దుండిగల్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. అక్రమ లేఅవుట్స్‌తో ప్రజలను మోసంచేసి కోట్ల రూపాయలు దోచేసిన రియల్టర్ గుర్రం విజయలక్ష్మి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి విదేశాలకు పారిపోతుండగా దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టి.. రిమాండ్ కు తరలించారు.. దాంతో, తమకు న్యాయం చేయాలంటూ దుండిగల్ పోలీస్‌స్టేషన్‌కు క్యూకట్టారు బాధితులు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రం విజయలక్ష్మిపై దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో అనేక కేసులు ఉన్నాయి. నిజాంపేట బాలాజీనగర్‌కు చెందిన గుర్రం విజయలక్ష్మి (48) శ్రీలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్, శ్రీలక్ష్మి మాగ్నస్ కన్‌స్ట్రక్షన్స్ అండ్, భావన జీఎల్‌సీ క్రిబ్స్ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించింది. ప్రభుత్వ భూములను కబ్జా చేయడం, అక్రమ నిర్మాణాలు చేపట్టడం, తప్పుడు డాక్యుమెంట్స్‌తో అమాయకులకు అంటగట్టడం.. ప్రశ్నిస్తే బెదిరించడం.. గుర్రం విజయలక్ష్మి మోసాల స్టైల్. ఇలా.. దాదాపు రూ.300 కోట్ల వరకు మోసం చేసింది. లక్ష్మీ శ్రీనివాస్ కన్‌స్ట్రక్షన్స్ పేరుతో దుండిగల్ మల్లంపేటలో విల్లాలు నిర్మించిన గుర్రం విజయలక్ష్మి.. ఎంతోమంది అమాయకులను ముంచేసింది. అయితే, ఆమె ఆటలు హైడ్రా రాకముందు వరకూ సాగాయ్. ఎప్పుడైతే హైడ్రా వచ్చిందో.. గుర్రం విజయలక్ష్మి భూకబ్జాలు, అక్రమాలు ఒక్కొక్కటి బయటపడుతూ వచ్చాయి.. మల్లంపేట సర్వే నెంబర్ 170/3 నుంచి 170/5 వరకు అక్రమ విల్లాలు నిర్మించి ఆర్థిక నేరాలకు పాల్పడింది గుర్రం విజయలక్ష్మి. వీటిపై పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపిన 11 విల్లాలను కూల్చేసింది హైడ్రా. అప్పట్నుంచి పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతోంది గుర్రం విజయలక్ష్మి. అయితే.. దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో విజయలక్ష్మిపై 2021-2024 మధ్య 7 కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే.. బుధవారం అర్ధరాత్రి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నించగా.. పాస్‌పోర్టు, వీసా తనిఖీ సమయంలో లుక్అవుట్ నోటీసు ఉన్నట్లు గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు దుండిగల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని అరెస్టు చేశారు.. ఈ క్రమంలో నిందితురాలు గుండెపోట్లు వచ్చినట్లు నటించిందని పోలీసులు తెలిపారు. కాగా.. లేడీ రియల్టర్ పట్టుబడటంతో తమకు న్యాయం చేయాలంటూ పోలీసులను వేడుకుంటున్నారు బాధితులు.

## వికసిత్ భారత్ 2047 సంకల్పంతో పనిచేయాలి..
# ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై పూర్తిస్థాయి చర్చ జరగాలని.. ప్రతిపక్షాలు చర్చకు సహకరిస్తాయని ఆశిస్తున్నానంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కరుణ ఎప్పుడూ ఉండాలన్నారు. లక్ష్మీదేవి మనకు సిద్ధి, బుద్ధిని ప్రసాదిస్తుందన్నారు. మూడోసారి ప్రజలు NDAకి పట్టం కట్టారని.. NDA 3.0లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ఇన్నోవేషన్, ఇంక్లూషన్, ఇన్వెస్ట్‌మెంట్ ఫార్ములాతో ముందుకెళ్తున్నామని.. తెలిపారు. ఈ సెషన్‌లో చారిత్రక బిల్లులు ప్రవేశపెడుతున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ప్రజల్లో విశ్వాసం నింపుతుంది.. వృద్ధికి ఊతమిస్తుందంటూ పేర్కొన్నారు. బడ్జెట్‌లో యువతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వికసిత్ భారత్ 2047 సంకల్పంతో పనిచేయాలి.. ప్రతి సెషన్‌కి ముందు కొన్ని విదేశీశక్తులు కుట్రలు చేయడం చూస్తున్నామంటూ ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. బడ్జెట్ సెషన్‌లో పలు చారిత్రక బిల్లులపై చర్చిస్తామని ప్రధాని మోదీ తెలిపారు. దేశాన్ని బలోపేతం చేసే చట్టాలను సభలో తయారు చేస్తామన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ విశ్వాసాన్ని ఈ బడ్జెట్ పెంచుతుందని.. సంస్కరణలు, పనితీరు, పరివర్తనపై తాను దృష్టిసారిస్తానని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ సంకల్పానికి ఈ బడ్జెట్ కొత్త శక్తిని ఇస్తుంది. ప్రజలు మూడోసారి బాధ్యతలు ఇచ్చారని.. మిషన్ మోడ్‌లో దేశ సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తామని తెలిపారు.

## త్రివేణీ సంగమంలో 30 కోట్ల మంది పుణ్యస్నానాలు

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా కొనసాగుతోంది. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ ఈ కుంభమేళాలో 30 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ అధికారులు తాజాగా ప్రకటించారు. కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఈనెల 30వ తేదీ వరకూ 30 కోట్ల మంది త్రివేణీ సంగమంలో నదీ స్నానాలు ఆచరించినట్లు తెలిపారు. ఇక ఇవాళ ఉదయం 8 గంటల వరకూ 43 లక్షల మంది పుణ్యస్నానాలు చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా ఏకంగా 10 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు ప్రభుత్వం తెలిపింది. కాగా, సంక్రాంతి సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 శివరాత్రితో ముగుస్తుంది.



## ఉప్పొంగుతున్న అందాలు

సోషల్ మీడియాలో హవా నడిపిస్తూ ఎప్పటికప్పుడు ఫ్రెష్‌గా యువత మనసు దోచేస్తున్నారు యంగ్ లేడీస్. ఆ లిస్టులో తొలి వరుసలో ఉంటుంది బిగ్ బాస్ లేడీ పిల్ల అషు రెడ్డి. తన లేలేత పరువాలను ఆన్ లైన్ మాధ్యమాలపై పెట్టేసి రచ్చ చేస్తుంటుంది.తన కట్టు, బొట్టుతో జూనియర్ సమంతగా పేరొందిన అషు రెడ్డి.. నెట్టింట అందాల జాతర చేయడంలో ఏ మాత్రం వెనకడుగేయదు. ఎప్పటికప్పుడు గ్లామర్ డోస్ రెట్టింపు చేస్తూ ఆన్ లైన్ మాధ్యమాలను షేక్ చేస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఉప్పొంగుతున్న అందాలతో సెగలు పుట్టించింది.పైట చాటు అందాలన్నీ కెమెరా ముందు పెట్టేసింది ఈ బిగ్ బాస్ భామ. దీంతో ఈ ఫొటోస్ క్షణాల్లో వైరల్ గా మారాయి. ఈ పిక్స్ చూసి పిచ్చెక్కిపోతున్నారు నెటిజన్లు. రొమాంటిక్ కామెంట్స్ చేస్తూ మైమరచిపోతున్నారు.సోషల్ మీడియా వేదికగానే నేమ్, ఫేమ్ కొట్టేసింది అషు రెడ్డి. ఎప్పటికప్పుడు హాట్ డోస్ దట్టించడమే కాదు తన లోని డిఫరెంట్ యాంగిల్స్ చూపిస్తూ నెటిజన్లను ఆశ్చర్య పరుస్తోంది. సెల్ఫ్ ప్రమోషన్స్ కోసం డిఫరెంట్ దారుల్లో వెళుతూ అట్రాక్ట్ చేస్తోంది.



## మోదీ కంటే కేజ్రీవాలే కన్నింగ్:రాహుల్ గాంధీ

ప్రధాని మోదీ తరహాలోనే ఆప్ చీఫ్ కేజ్రీవాల్ అబద్ధాలు చెబుతుంటారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. వారిద్దరి మధ్య ఎలాంటి తేడా లేదన్నారు. ఇంకా చెప్పాలంటే మోదీ కంటే కేజ్రీవాల్ ఎక్కువ కన్నింగ్ అని దుయ్యబట్టారు. ఐదేళ్లలో యమునా నది నీళ్లను తాగేందుకు అనుకూలంగా మారుస్తానన్న హామీ నీటి మూటగా మారిందని ఫైరయ్యారు. తాము ఢిల్లీలో అధికారంలోకి వస్తే కర్ణాటక, తెలంగాణ తరహాలో హామీలు నెరవేరుస్తామన్నారు.

## డాలర్‌ను కాదంటే.. బ్రిక్స్‌కు ట్రంప్ స్ట్రెయిట్ వార్నింగ్

డాలర్ నుంచి పక్కకు వెళ్లేందుకు ప్రయత్నిస్తే బ్రిక్స్ దేశాలపై 100% టారిఫ్స్ తప్పదని US Prez డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. తాము చేతులు కట్టుకొని చూస్తూ నిలబడే పరిస్థితి ముగిసిందన్నారు. 'బ్రిక్స్ దేశాలు డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీ తేకుండా మాకు కమిట్మెంట్ అవసరం. లేదంటే టారిఫ్స్ ఎదుర్కోవాల్సిందే. US ఎకానమీలో అమ్మకాలకు గుడ్‌బై చెప్పాల్సిందే. లేదా మరో దేశాన్ని వెతుక్కోవాలి' అని అన్నారు.





## పాన్ ఇండియా భాషల్లో పుష్ప 2

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన భారీ బ్లాక్ బస్టర్ హిట్ చిత్రం పుష్ప 2 కోసం అందరికీ తెలిసిందే. మరి ఎన్నో అంచనాలు నడుమ పాన్ ఇండియా భాషల్లో వచ్చిన ఈ సినిమా రికార్డ్ వసూళ్లు కొల్లగొట్టి అదరగొట్టింది. అయితే ఫైనల్ గా ఓటీటీలో కూడా ఎంట్రీ ఇచ్చేసిన ఈ సినిమా ఒక్క కన్నడ మినహా మిగతా పాన్ ఇండియా భాషల్లో నెట్ ఫ్లిక్స్ వారు నిన్న తీసుకొచ్చారు. అయితే ఇపుడు ఈరోజు నుంచి కన్నడ వెర్షన్ లో కూడా పుష్ప 2 ట్రీట్ ఇచ్చేందుకు వచ్చేసింది. దీనితో ఫుల్ ఫ్లెడ్జ్ ఓటీటీ ఎంట్రీ ఈ సినిమా ఇచ్చింది కానీ.. పుష్ప 2 ని ఈ అన్ని భాషలు సహా ఇండియాలో బెంగాలీలో కూడా విడుదల చేసారు. థియేట్రికల్ గా తెలుగు నుంచి మొత్తం 6 భాషల్లో విడుదల అయ్యిన సినిమాగా పుష్ప 2 వచ్చింది కానీ ఈ వెర్షన్ ఓటీటీ రిలీజ్ మాత్రం కాలేదు. మరి ఇది కూడా ఏమన్నా వస్తుందేమో చూడాలి.






## ఉస్మానియా నూతన ఆస్పత్రికి సీఎం శంకుస్థాపన

నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (CM Revanth Reddy) శంకుస్థాపన చేశారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం (Telangana Govt) నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఈరోజు (శుక్రవారం) ఉదయం సీఎం భూమి పూజ చేశారు. మొత్తం 26.3 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. రూ.2400 కోట్లతో 14 అంతస్తుల్లో ఆస్పత్రి భవన నిర్మాణం జరుగనుంది. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 30 విభాగాలలో వైద్య సేవలు అందించనున్నారు. కొత్త ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీలు చేసేలా సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కొత్త ఆస్పత్రికి డిజైన్ చేశారు. స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు నిర్మించనున్నారు. ప్రతీ గదిలో గాలి, వెలుతులు ఉండేలా డిజైన్లు చేశారు. అత్యాధునిక టెక్నాలజీలతో కూడిన మార్చురీ ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నలువైపులా రోడ్లు వేయనున్నారు. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఇందులో ఉండేలా ఏర్పాటు చేస్తారు.




## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలు సీఎం కీలక సూచనలు

ఎన్డీయే కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామన్నారు. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వస్తుందని.. 27న ఎన్నికలు, కౌంటింగ్ మార్చి 3న జరుగుతాయని తెలిపారు. ప్రతి గ్యాడ్యుయేట్‌ను కలిసి భారీ మెజారిటీ సాధించాలని... చదువుకున్న వాళ్లంతా కూటమితోనే ఉన్నారని చెప్పారు.ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని నేతలకు సూచించారు. ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలని వెల్లడించారు. క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలని నిర్దేశించారు. ఈ ఎన్నికలు ఏపక్షంగా జరగాలని... ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని.. ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుందని చెప్పారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు.